



మయూరుఁడను మహాకవి కుష్ఠవ్యాధిబాధితుఁడయి యత్యుగ్రరోగప్రశమనార్థ ర్యం కొంతకాలము చేసి ప్రసన్నార్యోక్తి విశ్వసించి సూర్యోపాసకుండయి శ్లిష్టకావ్యస్తవములతో సంస్కృతభాషయందు చమత్కారమహిమప్రతిపాదకం బు సూర్యశతక మను పేర నొకగ్రంథమును రచియించినాఁడు. మఱియు నీకవి వ్రణమున నొక పాఁడికను గూడ సూర్యపరముగాఁ జేసియున్నాఁడు. ఈయన యము శబ్దకాఠిన్యమును భావకాఠిన్యమును గూడఁ గలిగియున్నది కవిత్వ విష యమున గలమన్ననైశ్వర్యమును బట్టి కాళిదాసాదులకంటె నీకవి యెక్కుడు గౌర వ పూర్వకాలమునఁ గలిగియున్నట్లు ఈ క్రింది శ్లోకమువలనఁ దెలియవచ్చుచున్నది.

శ్లో. కవి రమరః కవి రమరః । కవీ చ చోరమయూరౌ
అన్యే కవయః కపయః । కాళిదాసాద్యా శ్చంచలమతయః.

అమరుఁడే కవి యమరుఁడే కవి; చోరుఁడును మయూరుఁడును గవులు; తక్కిన కాళిదాసాదులు చంచలమతులు; వారు కపులుగాని కవులుగారని శ్లోక తాత్పర్యము. ఇచ్చో వినవచ్చెడు సంప్రదాయముగూడ నీక్రింద వివరించెదను.

పై శ్లోకమునందు ద్విరుక్తముగాఁ జెప్పఁబడిన మొదటివాఁ డమరసింహుఁ డను నామాంతరము గల యమరుఁ డను కవిశ్రేష్ఠుఁడు. ఇతఁడు బౌద్ధమతస్థుఁ డయి, యాదిశంకరులచేత వాదమున నోడింపఁ బడి శిరశ్ఛేదమును బొందవలసినవారిలో మొట్టమొదటం గూరుచుండి తన్ను నఱుక వచ్చిన ఖడ్గపాణితో నటు నుండి నఱుకు కొని రమ్మని చెప్పి, వాఁడు వెండియుఁ దనతలకు వచ్చునప్పటికి, నంతకుఁ బూర్వ మీపదవశిష్టంబుగాఁ దాను రచియించి యుంచిన నామలింగానుశాసన మనులోకోప కారకం బగునమరనిఘంటువును జెచ్చెరఁ బూర్తిపఱిచినాఁ డనియు వక్ష్యమాణ వృత్తాంతమువలనఁ జౌరుపనాముఁ డని నుడువఁదగిన ద్వితీయకవి చోరుఁడు, తాను విద్య నేర్పెడు నొకానొక మహారాజుతనూజ నత్యంతసౌందర్యవతి ననురాగ వతిని రహస్యంబునం బరిగ్రహించి యుండఁగా నా సమాచారము దాసీకాముఖం బునం దెలిసి యంతఃపురద్రోహి యను నేరముమీఁదఁ గవిం దలగొట్టుఁడని రాజాసం గినయానతిం దలఁదాల్చి తలవరులు దన్నుఁ బట్టి కట్టి వధ్యస్థానమునకుఁ గొంపోవు చుండ, నంతటి ప్రాణగొడ్డపు సమయంబున నదరు బెదరు లేక యేకాగ్రతతోఁ దన ప్రియురాలియనురాగసౌందర్యాదులను వర్ణించుచుఁ బత్రములపయి వ్రాసి, "చోర పంచాశతి" యని యిప్పుడు చదువఁబడుచుండెడు నేఁబది శ్లోకములను దారి

పోడుగున నతఁడు జాతినిడి [illegible] దృష్టి [illegible] డను ప్రస్తుతకవి మయూరుఁడు కుష్ఠవ్యాధివలన దేహ [illegible] యుం [illegible] క్లిష్ట [illegible] ల సంకటంబయి యుండి పోవుచుండుదురవస్థలో నుండి యసాధారణధారాశయ్యతో నీశతకము నేకదినము విరచించి నాఁడనియుఁ బెద్దలు చెప్పుదురు. కాళిదాసాదిమహాకవు లింత లేని యపాయకరస్థితులలో నుండి చిత్రస్థైర్యముతో కవిత్వముఁ జెప్పినట్లు మనము వినము. పై నుడివినయంశములు యథార్థములే యయినచో నాకవిశ్రేయము తాదృగసమానయశంబునకు భృశంబును దగినవారే.

పూర్వోదాహృత శ్లోకమునకు "కవి రమరః కవి రమరు" వని పేఱొకపాఠము వినంబడుచున్నది. ఆ పక్షమున, బ్రహ్మావతార మన్నప్రసిద్ధి గలమండనమిశ్రుఁడను నిజభర్తను శాస్త్రంబులయం దోడించినశంకరులవారిని సరస్వత్యంశసంభూతురాలగుమిశ్రునిభార్య కళాశాస్త్రమునఁ బరీక్షింప మొదలుపెట్టఁగా, నస్ఖలితబ్రహ్మచారులయినయాచార్యులవా రామె ప్రశ్నమునకు నుత్తర మీయ నాఱు నెలలు గడువు దీసికొని, తత్కాలమునఁ గాలధర్మము నొందిన యమరుకుఁ డనురాజుదేహమునఁ బరకాయప్రవేశవిద్యాసామర్థ్యంబున నం బ్రవేశించి యత్తనువుతో శృంగారరసానుభవము పూర్ణముగా సంపాదించుకొని ప్రాణోత్క్రమణసమయంబున నమరుకకావ్యమును రచియించినాఁడని చెప్పుదురు. ఈ యమరుకకావ్యమునకు వేమభూపాలుఁడు తెలుఁగున వ్యాఖ్య రచియించినాఁడు.

మయూరకవి యేకాలమునాఁటివాఁడో నిర్ణయించుటకుఁ దగినయాధార మీసూర్యశతకములో నేమియుఁ గానరాదు. గాని యితరగ్రంథవిమర్శనమువలన నీకవి, హర్షచరితాద్యుత్తమగ్రంథకర్త యగుబాణునకు సమకాలీనుఁ డనియు శిష్యుఁడనియు, ఆ బాణునికి మామగా రనియుఁ దెలియ వచ్చుచున్నది. పూర్వము బౌద్ధమతభూయిష్ఠమై యున్న హిందూదేశమును సందర్శించుటకై చీనాదేశమునుండి బయలువెడలి క్రీ. శ. ౬౨౯ సం॥ మొదలు ౬౪౫ సం॥ వఱకు నీదేశమున "హుయాన్‌త్సాంగు" అను బౌద్ధమతస్థుఁడు సంచారము చేసినట్లును, తత్కాలమున హర్షవర్ధనుఁ డనురాజు కన్యాకుబ్జమును బరిపాలించుచుండినట్లును జరిత్రజ్ఞులు వ్రాసియున్నారు. ఈ హర్షవర్ధనుఁడే హర్షచరితకారుఁడయినబాణునికిఁ బ్రాపువున నారాజుకాలమునుబట్టి యీయిద్దఱు కవులును (బాణమయూరులు) క్రీ. శ. ౬వ శతాబ్దము నుత్తరార్ధమునఁ గాని ౭వ శతాబ్దము పూర్వార్ధమునఁ గాని జీవించియుండు రని నిర్వివాదముగాఁ దేలుచున్నది. కాఁబట్టి యీ సూర్యశతకము పుట్టి యిప్పటికి ౧౨౫౦ సం॥ లయినఁ గడచియుండు నని తలంపవచ్చును.

మయూరకవి విరచితమైన సూర్యశతకము కవితాచమత్కృతిని బట్టియే కాక మహిమను బట్టి కూడఁ, బారాయణయోగ్యమగుటచే ననేకులు కంఠపాఠముగా వల్లించుకొనుచుందురు. పూర్వకవులును ఆ సూర్యశతకమును జక్కఁగాఁ జదివి యున్నట్లు నిదర్శనములు గనఁబడుచున్నవి. నైషధాదిమహాగ్రంథములు తెలిఁగించి వాసి గాంచిన శ్రీనాథుఁడు సూర్యశతకములోని కొన్ని శ్లోకములయర్థమును సందర్భానుసారముగాఁ దన కాశీఖండమునందలి పద్యంబుల నక్కడక్కడఁ జొనిపి యున్నాఁడు. చదువువారికి వినోదముగా నుండుటకై యట్టి పద్యముల నీక్రింద మూల సహితముగా నుదాహరించుచున్నాను.

డుంఠివిఘ్నేశుఁడు మొదలుగాఁ గల కాశీక్షేత్రపాలకులు కృతిపతి కభీష్టము లిత్తు రని యాశీర్వదించెడు కృత్యాదిద్వితీయపద్యమున — "సీ॥ పా॥ ఆకాశమండలం బను నల్లగలువకు నకరువాదయ్యెడు లోలార్కమూర్తి" యని రచియించి యున్నాఁడు. "జ్యాయః కిం జల్కపుంజం యదళికుల జితే రంబరేందీవరస్య" యను ౭౫ దవ శ్లోకము ద్వితీయపాదమునర్థ మందులోఁ గానవచ్చుచున్నది గదా. రెండియుఁ గథాభాగమున వింధ్యుఁడు మేరువుమీఁదియీసునఁ బెచ్చు పెరఁగినపిమ్మటఁ గనుపట్టెడు నరుణోదయవర్ణనము పట్టున — "సీ॥ చెఱుసానఁ బట్టించి చికిలి చేయించినగండ్ర గొడ్డలి నిశాగహనలతికకుఁ । గారుకొన్ననిబిడాంధకారధారాచ్ఛటాసత్రవాటికి వీతిహోత్రజిహ్వ । నక్షత్రకుముదకాననము గిల్లెడుబోటి ప్రాచి నెత్తినహస్తపల్లవాగ్ర । మరసి మింటికి మంటి కైక్యసందేహంబు పరిహరింపంగఁ బాల్పడ్డయవధి । సృష్టికన్నెఱ్ఱ తొలుసంజ చెలిమికాఁడు । కుంటు వినతామహాదేవికొడుకుఁగుఱ్ఱ । సవితృసారథి కట్టెఱ్ఱచాయ దెలుప । నరుణుఁ డుదయించెఁ బ్రాగ్దిశాభ్యంతరమున ॥ అనుపద్యముసీసపాదములు నాల్గింటియందును — "శ్లో॥ స్రగ్ధ॥ శాత శ్శ్యామాలతాయాః పరశు రివ తమోరణ్యవహ్నే రివార్చిః । ప్రాచ్యేవాగ్రే గ్రహీతుం గ్రహకుముదవనం ప్రాగుదస్తాగ్రహస్తః ఐక్యం బింద న్ద్యుభూమ్యో రవధి రివ విధాతేవ విశ్వప్రబోధం । వాహానాం వో వినేతా వ్యపనయతు విపన్నామ ధామాధిపస్య" అను ననూరువర్ణనశ్లోకపుభావము స్ఫురించుచున్నది. మఱియు నీక్రిందిపద్యశ్లోకమాల నిట్లే మనీషావంతు లరసికొందురు గాక.

సీ. ప్రాలేయకిరణబింబంబు వెల్వెలఁబాఱె యస్తాచలంబుపై నత్తమిల్ల
వరుసతో నోషధీవల్లీమతల్లులు కాంతి వైభవలక్ష్మి కన్ను వదల
రవికాంతపాషాణరత్నంబులం దబ్బి యగ్ని ప్రత్యుత్థాన మాచరింపఁ
బ్రబలాంధకారధారాచ్ఛటాపటలంబు పంచబంగాళ మై పాఱిపోవ

సుదంపవస్త్వాలీకటకాంచనదోపలములు । సక్షమూలచ్ఛిలాప్రవాళప్రభవ మైన
నెత్తురనియెడువిచికిత్స నివ్వటిల్ల। భానుకిరణంబులొప్పఁ గొన్ని ప్రాఁకె నభము.

స్ర॥ న్యక్కోర్కాన్నోపధీశే ముషితరుచి శుచే వౌషధీః ప్రోషితాభా
భాస్వద్గ్రావోద్గతేన ప్రథమ మివ కృతాభ్యుద్గతిః పావకేన
పక్షచ్ఛేదవ్రణాసృక్స్రుత ఇవ దృషదో దర్శయన్ ప్రాతరద్రే
రా తామ్రస్తీవ్రభానో రనభిమత నుదే స్తాద్గభస్త్యుద్గమో వః. ౫ (ప్ర వ)

సీ. తలుపివెన్నెలలో నిభానుశ్య మొకకాంత సవసుధాకర్దమద్రవము గాఁగఁ
జిన్నారిపొన్నారిచిఱుచీఁకటిచాయ యసలుకొల్పినమషీరసము గాఁగ
నిద్ర మేల్కాంచిన నెత్తమ్మిమొగడలపుప్పొడుల్ వాహరిపళ్ళముగఁ
దొగరుఁగస్నెలతేటతొలుసంజకెంజాయ కమనీయధాతురాగంబు గాఁగ
వర్ణములు గూడి యామినీవ్యపగమమున । జగము చిత్రింపఁ దూలికచంద మైన
కొమరుఁబొడుపునూనూఁగుఁ గొదమయెండ। ప్రాచి కభినవమాణిక్యపదక మయ్యె.

స్ర॥ జ్యోత్స్నాంశాకర్షపాండుద్యుతి తిమిరమషీశేషకల్మాష మీష
జ్జృంభోద్భూతేన పింగం సరసిజరజసా సంధ్యయా శోణశోచిః
ప్రాతఃప్రారంభకాలే సకల మివ జగ చ్చిత్ర మున్మీలయంతీ
కాంతి స్తీక్ష్ణత్విషోక్ష్ణాం ముద ముపనయతా త్తూలికే వాతులాం వః.
౬ (ప్ర వ.)

సీ. చరమరింఖాపుటాంచలటంకశిఖరంబు లుదయాద్రిచటులి జాఱకుండ మోపి
తీఁగ సాగినభంగి దీర్ఘదీర్ఘము లైనయంగకమ్ముల వాజు లలమి యెత్త
నుత్తానమై వెన్క కొఱగి పిచ్చుకకుంటు విప్రతీపంబుగా వినతి సేయ
నవగతవ్యాసంగ మగుటఁ జిత్కారంబు వెలిగాఁగఁ జక్రంబు విభ్రమింప
నభ్రవీధికి లంఘించె నాహావాది। గంధవాహప్రవాహాభిఘట్టనమునఁ
గేతనము మీఁదిపసిఁడికింకిణులు మొరయ। మెఱపుమెఱసినచందాన మిహిరురథము.

స్ర॥ పీనోరఃప్రేరితాభ్రైశ్చరమఖురపుటాగ్రస్థితైః ప్రాతరద్రా
వాపీడ్యాంగై రుదస్తో హరిభి రపగతాసంగనిశ్శబ్దచక్రః
ఉత్తానానూరుమూర్ధా వనతి హతభవద్వ్రీపప్రణామః
ప్రాప్త్యై శ్రేయో విధత్తాం సవితు రవతర న్వ్యోమవీథిం రథస్స్య. ౬౨ (రథ వ)

సీ. ధూర్దండఘట్టనత్రుటితగ్రహగ్రాహభూళిపాళిమిళద్వ్యస్తలములు
ధ్వజపటీపల్లవోద్ధతమరుత్సంపాతపరికంపమానోడుపరివృఢములు
గ్రాసాభిలాషానుగతవిధుంతుదపునః ప్రాప్తచక్రవ్యథోపద్రవములు
శ్రాంతాశ్వనిబిడనిశ్వాసధారాభుతస్వర్ధునీనిర్ఝరజలచరములు

గగనపథలంఘ నైకజాంఘాలికములు । పద్మబాంధవుని రథప్రసిద్ధితము [illegible]

సాగె నది దక్షిణాయనసమయ మగుట। [illegible] రథము మీఁద.

స్ర. ధూర్వ్యస్తాగ్ర [illegible] ధ్వజపటశరలాం [illegible]

రాహా [illegible] నుసరతి పునర్ధత్త [illegible]

క్రాం [illegible] శ్వాసఫేనాంఘంతవిబుధధునీనిర్ఝ [illegible]

దేయాసు [illegible] దిని [illegible] సవతే స్స్యంద [illegible] (రథ. వ.)

సీ. ఒక దిశ [illegible] యుదయాద్రి [illegible] నది [illegible] సప్తశిఖరి

యొక దిశఁ జాలు సంజ యున్నేమ [illegible] యుండుదిశ

నొకదిశ [illegible] చం।దికలు [illegible] గాయు

నొకదిశ [illegible] నొకబులు [illegible] మొకదిశఁ [illegible] బుతువు

దక్షిణాయన మొకదిశఁ [illegible] నుత్తరాయణ [illegible] సప్పతిల్లు

నిన్నిటికి [illegible] పంబు [illegible] మీఁద.

స్ర. ద్వీపో [illegible] ద్రాస్తాచ లోస్మిన్ భవతి [illegible] యాం [illegible]

యా యామి న్యుజ్జ్వలేందుద్యుతి [illegible] తప స్సా

యద్వన్యా దేశకాలా వితి నియమయతో [illegible]

వవ్యాత్స స్వప్రభుత్వాహితభువనహితో [illegible] రవి. వ.

సీ. విస్ఫురద్ధ్వాంతౌఘవిధ్వంసన క్రీడాపర [illegible] ఖ

దశశతపరి [illegible] మండలుఁడైన చండభానుని కధిష్ఠాన మగుట

భారంబు భరియింప బరువు పడ్డది వోలె మూపు మూపున [illegible] మొక్కలమున

ననిలంబు లేఁడును నంచె లంచెలు గట్టి యాకాశవీధి నం దంద నడప

నడచు రథితేరు మింటి నెన్నడిమిచక్క

బ్రద్దగంగ [illegible] వింధ్యపర్వతముఁ [illegible]

[illegible] నిర్ఘోష [illegible]

బంకజాతభవాండకర్పరము నగుల.

స్ర. ధ్వాంతౌఘధ్వంసదీక్షావిధిగురు [illegible] క్రాంతాన్ [illegible]

[illegible] గరీయః [illegible] ధ్యానసేన

స క్రాంతానాం నితాంతం [illegible] విషోఢుం

[illegible] వ్రజ న్యో వృజినవిహతయే భాస్వత స్స్యంద నోస్తు.

(ఈ రథవర్ణనము.)

సీ. నేత్రంబు లున్మేషనిస్పృహత్వము నొందఁ శ్రుతిపుటంబుల శక్తి చొక్కు మగుడ

ఘ్రాణేంద్రియజ్ఞానకళ యారుసౌరుగా జిహ్వావివేకంబు [illegible] వోవ

నంతరంగంబున మోహాంధకారము గ్రమ్మఁ దనువు చేష్టాదరిద్రత వహింపఁ
బ్రాణములు శ్వాసమాత్రమునఁ బర్యవసింపఁ దల చీర యెఱుఁగని దశ ఘటిల్లఁ
బాము గఱచి మూర్ఛిల్లి పడినయట్లు పడిన పాశ్చాత్యదేశంబు పంచజనులు
తరణిదీధితిచేఁ జైతన్య మెడలి విగతనిద్రాసమావేశవిభులు లగుచు.

స్ర. మీలచ్చక్షుర్విజిఘ్రన్నపి జడరసనం నిఘ్నితఘ్రాణవృత్తి
స్వవ్యాపారాక్షమత్వక్పరిముషితమనః శ్వాసమాత్రావశేషం
విస్రస్తాంగం పతిత్వా స్వప దపహరతా దశ్రియం వోఽర్కజన్మా
కాలవ్యాళావలీఢం జగ దగద ఇవోత్థాపయన్ ప్రోక్షితాభిః. ౬౧ (ప్ర. వ)

పై నుదాహరించిన శ్రీనాథకవివిరచితపద్యంబు లెనిమిదింటిని బరిశీలింపఁగా సూర్యశతకశ్లోకంబులం దొక్కొక్కటి దాదాపు సీసపద్యమున నిమడుపఁ దగినంతయర్థవైపుల్యము గలిగి యున్నట్లు స్ఫురించుచున్నది. గాని సీసములే యుప యోగించినపక్షమున నాతనివలెనే స్వాంతకవనము గూడఁ గొంత పద్యపూర్తికిఁ జేర్ప వలసి వచ్చు ననుబాధ తోఁచి, శతకంబుల వివిధవృత్తము లుపయోగించుట దెలుఁగునఁ గాన రాకున్నను, నుత్పలంబులతోడఁ జంపకంబులకును శార్దూలంబుల తోడ మత్తేభములకును మైత్రి ఘటియించు పెద్దలసంప్రదాయము ననుసరించి, ధాటి గలస్రగ్ధరావృత్తముల కించుమించుగా సాటి రాఁ గల వని యక్కడపటి వృత్తములు రెండు నాయాంధ్రీకరణమున నుపయోగించితిని.

మూలమునందలి కాఠిన్యమును బట్టియు నాయందలి యసమర్థతను బట్టియు నీభాషాంతరీకరణమునఁ బెక్కులోపములు దోషములుకుఁ దోఁపవచ్చును. భాషాభి మానమున నైనను నామీఁదియనుగ్రహమున నైనను నెవ్వరేని వానిని దెలియఁజేసిన పక్షమున నట్టివారికిఁ గృతజ్ఞతతో వందనములు సేయుచు మఱియొక కూర్పున నుచిత రీతిని వానిని సంస్కరించెదను. పూర్వ మొకసారి శ్రీమదాంధ్రభాషాసంజీవని సూర్యశతకము బ్రకటించి నా వందనంబు లందుకొన్నది అప్పటివానియందుఁ దోఁచిన కొన్ని స్ఖాలిత్యముల నీపర్యాయము సవరించియున్నాఁడ

మూలశ్లోకములతోఁగూడ నాయాంధ్రీకరణము నిట్లు దమసరస్వతీపత్రికయందుఁ బ్రకటించుటయేకాక ౫౦౦ ప్రతులను బయిగా ముద్రింపించి కవికి బహుమానముగా దయ చేసిన మహోదారవిద్వత్ప్రభువు లగుశ్రీ రాజా కొచ్చర్లకోట వేంకటకృష్ణా రావు బహద్దరు జమీన్దారుగారికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యంబు లైశ్వర్య సంతానంబులుం బ్రసాదించి వర్ధిల్లంజేయుఁగాత.

వడ్డాది సుబ్బారాయఁడు
రాజమహేంద్రవరము.

శ్రీ రస్తు.

శ్రీ పరమాత్మనే నమః

ఆంధ్రసూర్యశతకము.

శ్రీ జంభారి కరీంద్రకుంభయుగళీ సిందూర శుంభద్రజో
రాజివ్యాప్తినొ ప్రాగహార్యతట నిర్యద్ధాతు ధారాద్రవా
మ్భూజస్రావ్రికనో సమోద్గమసరోజాభాప్తినో రక్త మౌ
భ్రాజిష్ణువ్వ జగద్విభాసిఘృణు లైశ్వర్యంబు మీ కిచ్చుతన్. ౧

స్రగ్ధ. జంభారాతీభకుంభోద్భవమివ దధత స్సాంద్రసిందూరరేణుం
రక్తా స్సిక్తా ఇవౌఘై రుదయగిరితటీధాతుధారాద్రవస్య
ఆయాంత్యా తుల్యకాలం కమలవనరుచే వారుణా వో విభూత్యై
భూయాసు ర్భాసయంతో భువన మభినవా భానవో భానవీయాః. ౧.

మ. నళినీకోశపుటీకుటీకుహరలీనన్ లచ్చిచానన్ విధే
యాలపాల్ సేయ వెలార్ప నాఁ గమలవన్యుద్ఘాటమున్ సల్పి య
త్తిలిఁ గాలాభతమోముఖస్థ భువనార్తిధ్వంసకల్యంబు లౌ
తలిరుండాల్గ్రిహరాటుకరంబు లిడుఁగాత స్సీకుఁ గల్యాణమున్. ౨.

స్ర. భక్తిప్రహ్వాయ దాతుం ముకుళపుటకుటీకోటరక్రోడలీనాం
లక్ష్మీ మాక్రష్టుకామా ఇవ కమలవనోద్ఘాటనం కుర్వతే యే
కాలాకారాంధకారానసపతితజగత్సాధ్వసధ్వంసకల్యాః
కల్యాణం వః క్రియాసుః కిసలయరుచయ స్తే కరా భాస్కరస్య. ౨.

మ. సరసీరుణ్మ్రుదులోదరంబులను దీక్ష్ణాగ్రావ శృంగంబులన్
సరిగా మోచుచు వాసరాదిని దినాంతంబం దొకే రూపమై
వరలోకత్రయమందిరాంగణము నిష్పర్యాయతన్ మెట్టుభా
స్కరపాదంబులు సంతతాధ్వగమనోష్మంబు ల్మిముం బ్రోచుతన్. ౩.

స్ర. గర్భే ష్వంభోరుహాణాం శిఖరిషుచ శితాగ్రేషు తుల్యాం పతంతః
ప్రారంభే వాసరస్య వ్యుపరతిసమయే చైకరూపా స్తథైవ
నిష్పర్యాయం ప్రవృత్తా స్త్రిభువనభవనప్రాంగణే పాంతు యుష్మా
నూష్మాణం సంతతాధ్వశ్రమజమివ భృశం బిభ్రతో బ్రధ్నపాదాః. ౩.

శా. కప్పందుప్పటిచొప్పుఁజీఁకటి దొలంగన్ జంతువుల్ కప్పు లే
కొప్పం గన్గొని తంతువుల్ బలెను సూర్యుం డొయ్య సారింపఁ ద
మ్మప్పాటం దఱ మై క్రమస్ఫుటదశాశాళీదశాశ స్తమున్
విప్పానంబర మెప్పి పస్పుఖచు నవ్వెల్గుల్ సిరుల్ మీ కిడున్. ౪.

స్ర. ప్రభ్రశ్య త్యుత్తరీయత్విషి తమసి సముద్వీక్ష్య వీతావృతీ న్ప్రా
గ్జంతూం స్తంతూ న్యథా యా నతను వితనుతే తిగ్మరోచిర్మరీచీన్
తే సాంద్రీభూయ సద్యః క్రమవిశదదశాశాదశాళీవిశాలం
శశ్వత్సంపాదయంతోంబర మమల మలం మంగళం వో దిశంతు. ౪.

మ. పతి వీతద్యుతి యౌటచేత నన శోభం బాయుజ్యోతిష్మతీ
ప్రతతిన్ నొంచుచు భాస్వదశ్మశిఖి మున్ ప్రత్యుద్గతిన్ సల్పఁ బ
క్షతివిక్షోదకృతక్షతిక్షతజసిక్తం బో యనం బూర్వప
ర్వతము న్జేయువిభాకరారుణరుచు ల్బాపు న్భవద్భంగముల్. ౫.

స్ర. న్యక్కుర్వన్నోషధీశే ముషితరుచి శుచేవౌషధీః ప్రోషితాభా
భాస్వద్గ్రావోద్గతేన ప్రథమమివ కృతాభ్యుద్గతిః పావకేన
పక్షచ్ఛేదవ్రణాసృక్స్రుత ఇవ దృషదో దర్శయ న్ప్రాతరద్రే
రాతామ్ర స్తీవ్రభానో రనభిమతనుదే స్తా ద్గభస్త్యుద్గమో వః. ౫.

మ. క్రిమియుక్తాపఘనవ్రణుల్ విఘటితాంఘ్రిఘ్రాణ పాణుల్ మహా
ఘముఖాఘ్రాతులు ఘర్ఘరస్వరు లమోఘం బౌదు రుల్లాఘు లే
నిమహత్త్వంబున శీఘ్ర మాఘనఘృణానిఘ్నాత్మఘర్మాంశు ది
గ్మము లౌఘృష్టులు సిద్ధసంఘవిహితార్ఘంబు ల్భవదంహోఘ్నముల్. ౬.

స్ర. శీర్ణఘ్రాణాంఘ్రిపాణీ న్వ్రణిభి రపఘనై ర్ఘర్ఘరావ్యక్తఘోషాన్
దీర్ఘాఘ్రాతా నఘౌఘైః పునరపి ఘటయ త్యేక ఉల్లాఘయ న్యః
ఘర్మాంశో స్తస్య వోంతర్ద్విగుణఘనఘృణానిఘ్ననిర్విఘ్నవృత్తే
ర్దత్తార్ఘాః సిద్ధసంఘై ర్విదధతు ఘృణయః శీఘ్ర మంహోవిఘాతమ్. ౬.

మ. తొలుతం దాలిచి వామనత్వమును దోడ్తోఁ బ్రాంశులై పిమ్మటం
గలయన్ రోదసి యావరించి దశదిగ్భాగంబులం బ్రాప్తి యు
బ్బలికిం బోలెను జీకువాలునడు విశ్వంబుం దొలంగించి శ్రీ
లలనాపాలునిఁ బోలు హేళి వెలుఁగుల్ దప్పించు మీ ముప్పులన్. ౬.

స్ర. బిభ్రాణా వామనత్వం ప్రథమ మథ తథైవాంశవః ప్రాంశవో వః
క్రాంతాకాశాంతరాళా స్తదను దశదిశః పూరయన్త స్తతోపి
ధ్వాంతా దాచ్ఛిద్య దేవద్విష ఇవ బలినో విశ్వ మాశ్వశ్నువానాః
కృచ్ఛ్రా ణ్యుచ్ఛ్రాయ హేలోపహసితహరయో హారిదశ్వా హరంతు. ౬.

మ. అరుణారుణ్యము గాఢరక్తిమను గా నామ్రేడితం బూర్ధ్వమూ
ర్ధ రథాశ్వాస్యములన్ ఖలీనకషణాస్రస్రావ మట్లుండి భూ
ధరశీర్షంబులకుం గిరీట మయి ప్రాతశ్శోభ రప్పించి యు
ప్పరమం దొప్పనహర్పతిప్రభలు దీర్పం జాలు మీ యొప్పముల్. ౭.

స్ర. ఉద్గాఢేనారుణిమ్నా విదధతి బహుళం యే రుణ స్యారుణత్వం
మూర్ధోద్ధూతౌ ఖలీనక్షతరుధిరరుచో యే రథాశ్వానసేషు
శైలానాం శేఖరత్వం శ్రితశిఖరశిఖా స్తన్వతే యే దిశంతు
ప్రేంఖంతః ఖే ఖరాంశోః ఖచితదినముఖా స్తే మయూఖా స్సుఖం వః. ౭.

మ. సమయాకృష్టవిసృష్టనిర్మలపయస్సంరక్షితక్ష్మాప్రజా
ఘము లై వ్వెల్లెడ జేపటం జెదరి యేకం బౌను మా పప్పవి
త్రము లార్తిప్రభవోగ్రదుర్భవభయోదన్వన్మహానావ ల
ర్యముగోవు ల్గలిగించు మీ కహరహం బానందసందోహమున్. ౮.

స్ర. దత్తానందాః ప్రజానాం సముచితసమయాకృష్టసృష్టైః పయోభిః
పూర్వాహ్ణే విప్రకీర్ణా దిశిదిశి విరమ త్యహ్ని సంహారభాజః
దీప్తాంశో ర్దీర్ఘదుఃఖప్రభవభవభయోదన్వదుత్తారనావో
గావో వః పావనానాంపర మపరిమితాం ప్రీతి ముత్పాదయంతు. ౮.

మ. సరసీజాతను బోలె ఫాలతలభాక్సంధ్యాంజలిగ్రంథిసుం
దరవందారుల కెల్ల బలిఘహరణోదంచత్ప్రబోధం బొసం
గురవిత్విణ్నికరంబు పంకహార మత్యుద్దిష్టయుష్మన్మనో
తరసంకల్పసహస్రకల్ప మగుఁగాతన్ నిర్వికల్పంబుగన్. ౧౦

స్ర. బంధధ్వంసైకహేతుం శిరసి నతిరసాబద్ధసంధ్యాంజలీనాం
లోకానాం యే ప్రబోధం విదధతి విపులాంభోజఖండాశయేవ
తే యుష్మాకం స్వచిత్తప్రథితపృథుతరప్రార్థనాకల్పవృక్షాః
కల్పంతాం నిర్వికల్పం దినకరకిరణాః కేతవః కల్మషస్య. ౧౦

శా. దారిద్ర్యార్తుకు భూరిధారలు ప్రపాతద్రాక్కరాలంబనముల్
స్వారాట్పూరభియానవీథికలు తత్త్వజ్ఞానదీపంబు లా
త్మారామామృతమార్గభాగ్నిజతనూద్వారోరువేత్రంబు లౌ
సారాభీషు లుషస్సుఖంబు లగు యుష్మత్కశ్మలోత్పాతముల్. ౧౧

స్ర. ధారా రాయో ధనాయాపది సపది కరాలంబభూతాః ప్రపాతే
తత్త్వాలోకైకదీపా స్త్రిదివపతిపురప్రస్థితౌ వీథ్య ఏవ
నిర్వాణోద్యోగియోగిప్రగమనిజతనుద్వారి వేత్రాయమాణా
స్త్రాయంతాం తీవ్రభానో ర్దివసముఖసుఖా రశ్మయః కశ్మలా ద్వః. ౧౧

శా. చూడారత్నముఁ బోలెఁ బూర్వశిఖరిం జూపట్టి మూఁ దస్తే ది
గ్వ్రీడావత్యనులిప్తనీరమిళితశ్రీరోచనాచర్చ లై
క్రీడాలాలసచక్రవాకచతురప్రేక్షార్చ్యమానంబు లౌ
ఛాయిడధ్యక్షుని బాలభాను లఖిలాభ్యర్థ్యంబులన్ మీకిడున్. ౧౨

స్ర. ప్రాచి ప్రాగాచరంత్యో నతిచిర మచలే చారుచూడామణిత్వం
ముంచంత్యో రోచనాంబుప్రచురమివ దిశా ముచ్చకై శ్చర్చనాయ
చాటూత్కై శ్చక్రనామ్నాం చతుర మవిచలై ర్లోచనై రర్చ్యమానా
శ్చేష్టంతాం చింతితానా ముచిత మచరమా శ్చండరోచీరుచో వః. ౧౨

మ. వెలుఁ గేకం బెని ద్వ్యక్షులై త్రిజగతిన్ వేధశ్చతుర్వక్త్రి తన్
బలుకన్ బంచమభూతమై షడృతుభిన్నస్ఫూర్తి సప్తామర
ర్షులు గీర్తింపఁగ నష్టదిగ్భరితమై సొంపారుఁ బ్రాతర్నవ
త్వలసత్ప్రౌఢి తత్ప్రభాదశశతవ్రాతంబు మేల్మి కిడున్. ౧౩

స్ర. ఏకం జ్యోతిర్దృశౌ ద్వే త్రిజగతి గదితా న్యబ్జజాస్యై శ్చతుర్భి
ర్భూతానాం పంచమం యా న్యల మృతుషు తథా షట్సు నానావిధాని
యుష్మాకం తాని సప్త త్రిదశమునినుతా న్యష్టదిగ్భాంజి భానో
ర్యాంతి ప్రాహ్ణే నవత్వం దశ దధతు శివం దీధితీనాం శతాని. ౧౩

శా. ఆవృత్తిన్ భ్రమరించి విశ్వము తదాయాసోష్ణతాశోషులై
దావోత్తప్తత నా నిదాఘపుఁ దఱిన్ ధాత్రీజలం బాని బల్
ప్రావృడ్వేళ నిజాతిపానరుజ నుద్వాంతాంబులై యంత శై
త్యావిస్ఫూర్తిని నప్రచండ మగుమార్తాండాంశు లోము న్మిమున్. ౧౪

స్ర. ఆవృత్తిభ్రాంతవిశ్వా శ్శ్రమమివ దధత శ్శోషిణ స్స్వోష్మణేవ
గ్రీష్మే దావాగ్నితప్తా ఇవ రస మసకృ ద్యే ధరిత్ర్యా ధయంతి
తే ప్రావృ ష్యాత్తపానాతిశయరుజ ఇవోద్వాంతతోయా హిమార్తా
మార్తాండ స్యాప్రచండా శ్చిర మశుభభిదే భీశవో వో భవంతు. ౧౪

శా. వ్యాకోచాంబుజనేత్ర మాదినముఖం బందీషదుద్భిన్నమై
స్తోకప్రౌఢి నిరూఢిచేఁ గపిలిమన్ శోభిల్లి దిగ్భామినీ
లోకాలోకమనోహరాకృతిని వల్గుశ్మశ్రువుం బోలునా
ళీకాధీశ్వరు భాస్సహస్రము సుఖాళిన్ మీకుఁ జేకూర్చుతన్. ౧౫

స్ర. తన్వానా దిగ్వధూనాం సమధికమధురాలోకరమ్యా మవస్థా
మారూఢప్రౌఢిలేశోత్కలితకపిలిమాలంకృతిః కేవ లైవ
ఉజ్జృంభాంభోజనేత్రద్యుతిని దినముఖే కించిదుద్భిద్యమానా
శ్మశ్రుశ్రేణీవ భాసాం దిశతు దశశతీ శర్మ ఘర్మత్విషో వః. ౧౫

మ. తలజూబిల్లి వెలుంగు దొంగిలు నటక్ త్రాసంబునన్ శంభుఁడున్
విలసన్నూత్న విభిన్న పద్మముకుళ ప్రేయస్స్థితిన్ ధాతృఁడున్
గలితధ్వాంతవినీలనైజతనుధిక్కారవ్యథన్ గృష్ణుఁడున్
గొలువ న్నీయుత మోహపహరుకిరణాంకూరంబు లోము న్నిముక్. ౧౬.

స్ర. మాళింద్రో ర్మైషమోషీ ద్యుతిమితి వృషభాంకేన యశ్శంకితే నేవ
ప్రత్యగ్రోద్ఘాటితాంభోరుహకుహరగుహాసుస్థితే నేవ ధాత్రా
కృష్ణేన ధ్వాంతకృష్ణస్వతనుపరిభవత్రస్నునేవ స్తుతోలం
త్రాణాయ స్తాత్తనీయా నపి తిమిరరిపోః స్సత్విషా ముద్గమో వః. ౧౬.

మ. దివి విస్తీర్ణము గా దెసల్ నిడుపు గాఁ దీరవ్యపేతోల్బణాం
బుధులుం గా జలధుల్ నగాగనగరాభోగాఢ్య గాఁ బృథ్వి వే
కువ రావించి తమిస్ర నెంచి మిగులం గో డొందు నప్పద్మినిన్
భువనంబున్ సరి నూఱడించురవిరశ్మల్ దీర్చు మీకృచ్ఛ్రముల్. ౧౭.

స్ర. విస్తీర్ణం వ్యోమ దీర్ఘా స్సపది దశదిశో వ్యస్తవేలాంభసోబ్ధీ
న్కుర్వద్భి ర్దృశ్యమానాం నగనగరనగాభోగపృథ్వీం చ పృథ్వీమ్
పద్మిన్యుచ్ఛ్వాస్యతే యై రుషసి జగదపి ధ్వంసయిత్వా తమిస్రా
ముస్రా విస్రాణయంతు ద్రుత మనభిమతం తే సహస్రత్విషో వః. ౧౭.

మ. స్వమహస్సంబనిశావినశ్వర మన స్తవ్యస్త మై యేకదే
శమునం దుండి జగన్నిశాంతము నిరస్తధ్వాంతముం జేసి దీ
పము రూపంబునఁ గాలదిగ్వశత నవ్యం బొచుఁ బ్రాచిన్ త్రిలో
కములుం గ్రుమ్మరుతిగ్మధాముని మయూఖస్తోమ మోము న్నిముక్. ౧౮

స్ర. అస్తవ్యస్తత్వశూన్యో నిజరుచి రనిశానశ్వరః కర్తు మీశో
విశ్వం వేశ్మేవ దీపః ప్రతిహతతిమిరం యః ప్రదేశస్థితోపి
దిక్కాలాపేక్షయాసౌ త్రిభువన మటత స్తిగ్మభానో ర్నవాఖ్యాం
యాత శ్శాతక్రతవ్యాం దిశి దిశతు శివం సోర్చిషా ముద్గమో వః. ౧౮.

మ. పసివాడుం బిసకోమలం బని దయన్ వాతాశిలోకంబు వో
క సెడుం జేరని వెల్గ నీ కపరలోకాలోకపార్శ్వంబు రో
దసి పైపెంచవియించు నం చుడువుచుం దైర్ఘ్యంబు మింటన్ స్వవ
శ్యసమస్తావధి యాసహస్రకరునుస్రౌఘంబు బ్రోచు న్నిమున్. ౧౯.

స్ర. మార్గారంభే మృణాళీమృదు రితిదయయేవ ప్రవిష్టోహిలోకం
లోకాలోకస్య పార్శ్వం ప్రతపతి నపరం య స్తదాభ్యర్థమేవ
ఊర్ధ్వం బ్రహ్మాండఖండస్ఫుటనభయపరిత్యక్తదైర్ఘ్యో ద్యుసీమ్ని
స్వేచ్ఛావశ్యావకాశావధి రవతు స వ స్తాపనో రోచిరోఘః. ౧౯.

మ. అమరుం గాలమె కాక లోక మఖిలం బశ్యామమై హైమగో
త్రమె గా కిందుఁడు నొందెడు న్విలయ మత్యంతంబుఁ గన్పట్టు బం
ధము సిద్ధాంజలు లందె గాక తొగలన్ బ్రాతర్మనోజ్ఞంబు దు
స్తిమిరఘ్నం బెది తోఁప నారవిగభస్తిస్తోమ మోముస్నిమున్. ౨౦.

స్ర. అశ్యామః కాల ఏకో నభవతి భువనాంతోపి వీతేంధకారే
సద్యఃప్రాలేయపాదో నవిలయ మచల శ్చంద్రమా అప్యుపైతి
బంధ స్సిద్ధాంజలీనాం నహి కుముదవన స్యాపి య త్రోజ్జిహానే
త త్ప్రాతఃప్రేక్షణీయం దిశతు దినపతే ర్ధామ కామాధికం వః. ౨౦.

మ. శతపత్రచ్ఛవి బ్రుచ్చిలింప కది హెచ్చుం జేయు నత్తారకా
ద్యుతియుం గావ కడంచుఁ గాదు నిమిషం బోవుం బవల్ సల్పఁగాఁ
బ్రతినేత్రంబునకున్ విరుద్ధము జగత్త్రిద్యేక చక్షుస్సునై
సతతం బే దలభానవీయరుచి యుష్మత్పాశ్మలధ్వంసి యా. ౨౧.

స్ర. యత్కాంతిం పంకజానాం నహరతి కురుతే ప్రత్యుతాధిక్యరమ్యాం
నోధత్తే తారకాభాం తిరయతి నితరా మాశు య న్నిత్య మేవ
కర్తుం నాలం నిమేషం దివస మపిపరం య త్తదేకం త్రిలోక్యా
శ్చక్షు స్సామాన్యచక్షు ర్విసదృశ మఘభి ద్భాస్వత స్తా స్స చక్షుర్వః. ౨౧.

మ. వసుధ న్నైశజలాతిశీతలతలస్పర్శాభిలాషం బలెన్
దెస లాశాకరికాండపుష్కరవనాన్నిద్రక్రియాశం బలెన్
వెసతో విష్ణుపదంబునుం గడని ప్రాపించెం గృపం బోలె నే
ది సుదూరం బన కాప్రభాతరవిదీప్తిం బ్రుంకు మీపంకముల్. ౨౧.

స్ర. క్ష్మాం క్షేపీయః క్షపాంభశ్శిశిరతరజలస్పర్శతర్షా ద్రుతేవ
ప్రాగాశా నేతు మాశాద్విరదకరసరఃపుష్కరాణీవ బోధం
ప్రాతః ప్రోల్లంఘ్య విష్ణోః పదమపి కృపయే వాతివేగా ద్దధీయ
స్సద్దాహం ద్యోతమానా దహతు దినపతే ర్దుర్నిమిత్తం ద్యుతి ర్వః. ౨౧.

మ. అగవిక్షోదనదక్షతీక్ష్ణరయకల్పాంతానిలాగమ్యమై
పగ లుద్గారితదీప్తి యై విరహితధ్వాంతాంజనం బై స్ఫుటం
బగు లే గాక పతంగసన్నిధిఁ బొనుంగై పేక నిర్వర్తి యై
జగదత్యద్భుతదీప మాతరణితేజం బిచ్చు మీ కుచ్చ్వలన్. ౨౨.

స్ర. నో కల్పాపాయవాయో రదయరయదళత్క్ష్మాధరస్యాపి గమ్యా
గాఢోద్గీర్ణో జ్జ్వలశ్రీ రహని నగహితా నో తమఃకజ్జలేన
ప్రాప్తోత్పత్తిః పతంగా న్నపున రుపగతా మోష ముష్ణత్విషో వో
వర్తి స్సై వాన్యరూపా సుఖయతు నిఖిలద్వీపదీపస్య దీప్తిః. ౨౩.

మ. సకలాశావ్యవపూరసద్గురుగుణశ్లాఘ్యాకృతిం బొల్చి రే
పకడన్ సాయము నన్నతంబ యగుచుం బర్యాప్తి వర్జించు నే
డొకచోటన్ సహవాసి యై తమముతో నుండన్ క్షణం బోప దా
ప్రకటం బౌచుచిఁ బోలుభానురుచి సద్వస్త్వాప్తికి న్మీ కగున్. ౨౪.

స్ర. నిశ్శేషాశావపూరప్రవరగురుగుణశ్లాఘనీయస్వరూపా
పర్యాప్తా నోదయాదౌ దినగమసమయోపప్లవే ప్యున్నతైవ
అత్యంతం యానభిజ్ఞా క్షణమపి తమసా సాక మేకత్ర వస్తుం
బ్రధ్న స్యేద్ధా రుచి ర్వో రుచిరివ రుచిర స్యాప్తయే వస్తునోస్తు. ౨౪.

మ. అరతం దాలిచి తారకోన్నతికిఁ గీడౌశక్తి, సచ్చంద్రకాం
తరుచిన్ లీల నధఃకరించి శిఖి, నిత్యం బంధకారాతిదృ
క్పరితోషం బొనరించు చుండి, నవసుబ్రహ్మణ్యునట్లొప్పుభా
స్కరబాలాతప మిచ్చుఁగాత మమితైశ్వర్యంబు మీ కెప్పుడున్. ౨౫.

స్ర. బిభ్రాణ శ్శక్తి మాశు ప్రశమితబలవత్తారకౌన్నత్యగుర్వీం
కుర్వాణో లీల యాధ శ్శిఖిన మపి లసచ్చంద్రకాంతావభాసం
ఆదధ్యా దంధకారే రతి మతిశయినీ మావహ న్వీక్షణానాం
బాలో లక్ష్మీ మపారా మపర ఇవ గుహో హార్వతే రాతపో వః. ౨౫.

మ. తెలు పై యించుక చిల్పవెన్నెలలకాంతిన్, శేషదోషామిషన్
నలు పై, పద్మపరాగపింగ మయి, సంధ్యారక్త మై భాసిలన్
సలుపుం, దూలికవోలె రేపకడ విశ్వం బెద్ది చిత్రంబులా
గలపూషప్రభ మీ కజస్రమును నేత్రానందసంధాయి యా. ౨౬.

స్ర. జ్యోత్స్నాంశాకృష్ణపాండుద్యుతి తిమిరమషీశేషకల్మాష మీష
జ్జృంభోద్భూతేన పింగం సరసిజరజసా సంధ్యయా శోణశోచిః
ప్రాతఃప్రారంభకాలే సకల మివ జగ చ్చిత్ర మున్మీలయంతీ
కాంతి స్తీక్ష్ణత్విషో క్ష్ణాం ముద ముపనయతా త్తూలికే వాతులాం వః. ౨౬.

మ. సురశైలాగతపద్మరాగజరజశ్శోణప్రకాశాధ్వమో,
యరదంబం దిరవొందుచెందిరికచాయుం బొల్చుచెక్కఱం బొ, సుం
దరగంధర్వధుతోత్తమాంగవిలసన్మాంజిష్ఠభాశ్చామరో
త్కర మో నాఁ, దగుప్రాతరర్కరుచి సౌఖ్యం బిచ్చు మీకెప్పుడున్.

స్ర. ఆయాంతీ కిం సుమేరో స్సరణి రరుణితా పాద్మరాగైః పరాగై
రారోహిస్వి త్సవస్య మాహారజనవిరచితా వైజయంతీ రథస్య
మాంజిష్ఠప్రష్ఠవాహావళివిధుతశిరశ్చామరాళీ ను లోకై
రాశంక్యాలోకి తైవం సవితు రఘునుదే స్తా త్ప్రభాతప్రభా వః. ౨౭.

మ. ధ్వాంతధ్వంస మొనర్చుఁ, జుట్టు మన దాభావంత మౌ, రూప మ
త్యంతంబుం బ్రకటింప కుండదుఁ; గృతసక్త్యక్రియం బౌ, దివా
కాంతిం బెం పొనరింప దేది; యతిదక్షుం బద్ది పూరించు రో
దోంతర్లంఘనసూత్నయత్న మినకల్యజ్యోతి మీకోరుఁలక్. ౨౮.

స్రె. ధ్వాంతధ్వాంసం విధత్తే న తపతి రుచిమాన్నాతిరూపం వ్యనక్తి
న్యక్త్వం నీత్వాపి నక్తం న పితరవితరాం తావ దహ్నాత్రివిషం యః
స ప్రాతస్తా విరంసీ దసకలపటిమా పూరయ న్నష్టదాశా
మాశాకాశావకాశావతరణతరుణప్రక్రమూర్కప్రకాశః.

శా. అత్యుష్ణం బుడు కార్యసాధనము నై, యత్యుగ్రమై సూక్ష్మ మై,
ప్రత్యక్షంబుఁ బరోక్ష మై, యుహమ్మఁ దద్భవ్యాపరం బై, క్షరం
బత్యంతస్థిర మై, జగద్విదిత మద్యద్యోగిహృద్వేద్య మై,
స్తుత్యం బౌబహిరంతరద్వయమరవిజ్యోతిస్సు ప్రోచుత్ మిమ్మత్. ౨౯.

స్రె. తీవ్రం నిర్వాణహేతు, ర్యదపి చ విపులం యత్ప్రకర్షేణ చాణు,
ప్రత్యక్షం యత్పరోక్షం, యదిహ యదపరం, నశ్వరం శాశ్వతం చ
యత్సర్వస్య ప్రసిద్ధం జగతి కతిపయే యోగినో యద్విదంతి
జ్యోతి స్తద్ద్విప్రకారం సవితు రవతు వో బాహ్య మాభ్యంతరం చ. ౨౯.

మ. నగ యొం దాపినచోట రత్నరుచి, కాంతారాదులం గాల్పఁ గాఁ
దగు నగ్నిప్రభ, గాల్పఁ జల్లికిని హ్లాదం బిందువెల్గం చోగిత్
జగదాకల్ప మఘౌఘదాహకము, వర్షప్రీణితప్రాణి, వే
దగు బాహుళ్యకృతాధికోపకృతి, మి మ్మర్కప్రొద్దుడా ప్రోచుతత్. ౩౦

స్రె. రత్నానాం మండనాయ ప్రభవతి నియతోద్దేశలబ్ధావకాశం
వహ్నౌ ర్దావాది దగ్ధుం నిజజడిమ తథా కర్తు మానంద మిందోః
యత్తు త్రైలోక్యభూషావిధి రఘదహనం హ్లాదివృష్ట్యాశు తద్వో
బాహుల్యోత్పాద్యకార్యాధికతర మవతా దేక మేవార్క తేజః. ౩౦.

మ. కను మోడ్పుఁ, వినరాని కర్ణము, జడఘ్రాణంబు, జిహ్వాత్వచం
బు, నిరర్థంపురసజ్ఞ, ఖండితమనంబుఁ, ద్రికుటీశ్వాసంబు, స్రి
స్త నిజాంగంబయి, ప్రాలు కాలఫణిదష్టం బౌ స్వపద్విశ్వ ము
ల్లనఁ దెల్పం బరమౌషధంబు, రవికల్యాజ్యోతి ప్రోచుఁ మిమ్ముఁ. ౩౧.

స్రి. మీలచ్చక్షుర్ద్విజిహ్వశ్రుతి జడరసనం నిఘ్నితఘ్రాణవృత్తి
స్వవ్యాపారాక్షమత్వక్పరిణమితమనః శ్వాసమాత్రావశేషం
విస్రస్తాంగం పతిత్వా స్వప దపహరతా దశ్రియం వో ర్కజన్మా
కాలవ్యాళావలీఢం జగ దగద ఇవోత్థాపయ న్ప్రాక్ప్రతాపః. ౩౧.

మ. స్రవదశ్రుప్రతిమానముం దొలఁచుచుం బ్రాలేయ మొయ్యొయ్యఁ, ద
రుణవ గావించుచు వర్ధితారుణరుచిఁ, ఘోరంప్రదోషాప్తిఁ దూ
ల్చి, వెస న్నిర్మలదృష్టి నీత్రిజగదక్షిం గూర్చి, సిద్ధాంజనం
బువలెఁ గ్రాలుప్రభాతభానుకిరణంబుల్ పాచు మీచేటులఁ. ౩౨.

స్రి. నిశ్శేషం నైశ మంభః ప్రసభ మపనుద న్నశ్రులేశానుకారి
స్తోకస్తోకాపనీతారుణరుచి రచిరా దస్తదోషానుసంగః
దాతా దృష్టిం ప్రసన్నాం త్రిభువననయన స్యాశు యుష్మద్విరుద్ధం
వధ్యా ద్బ్రిఘ్నస్య సిద్ధాంజనవిధి రపరః ప్రాక్తనో ర్కః ప్రచారః. ౩౨.

శా. జంభాలంబికకుబ్భవం బమృతభూసౌభాగ్యభంగంబు ప్రా
రంభోజ్జృంభితబభ్రుభావ మభితః ప్రాభాతి కాంభోజినీ
జృంభాసంభవముఁ జగద్భవనభూయిష్ఠైకభూషాభ మౌ
శుంభద్భానుశుభప్రభావిభవ మిచ్చుఁ మీ కభీష్టార్థముల్. ౩౩.

స్రి. భూత్వా జంభస్య భేత్తుః కకుభి పరిభవారంభభూ శ్శుభ్రభానో
ర్బిభ్రాణా బభ్రుభావం ప్రసభ మభినవాంభోజజృంభాప్రగల్భా
భూయాభూయిష్ఠశోభా త్రిభువనభవన స్యాస్య వైభాకరీ యా
విభ్రాంతి భ్రాజమానా విభవతు విభవోద్భూతయే సా విభా వః. ౩౩.

మ. భువనోద్యానకుతూహలిత్వమున రేపుఁబోఁడి, మూలంబునన్
ధవళాంశుం డనుకుండతో నమృతముల్ దాఁ బోయఁ, బ్రాగద్రిపైఁ
దవు బింబం బను పాదునన్ ననుచు ప్రత్యగ్రప్రవాళాభ మౌ
దివసోర్వీజనవప్రవాళ మిదిదీప్తివ్యాప్తి బ్రోచున్ మిమున్. ౩౪.

స్ర. సంసక్తం సిక్తమూలా దభినవభువనోద్యానకౌతూహలిన్యా
యామిన్యా కన్యయే వామృతకరకలశావర్జితే నామృతేన
అర్కాలోకః క్రియా ద్వో ముద ముదయశిరశ్చక్రవాళాలవాలా
దుద్య న్బాలప్రవాళప్రతిమరుచి రహఃపాదపప్రాక్ప్రవాళః. ౩౪.

మ. అరుణారుణ్యనవీనవిద్రుమవిభావ్యాకీర్ణ మౌ చోఁ కెంపడన్,
దరళోడుప్రకరాంతరప్రచురనానారత్న మౌ చోఁడుచోన్,
విరివిం బొల్చెడునిర్గసంద్రమును నిర్నిశ్శేషకృష్ణశ్రి, నౌ
ర్వరుచిం బీల్చునపూర్వపూర్వమిహిరోస్రం బేర్చు మీకున్ శుభముల్.

స్ర. భిన్నం భాసారుణస్య క్వచి దభినవయా విద్రుమాణాం త్విషేవ
త్వంగన్నక్షత్రరత్నద్యుతినికరకరాళాంతరాళం క్వచి చ్చ
నాంతర్నిశ్శేషకృష్ణశ్రియ ముదధి మివ ధ్వాంతరాశిం పిబన్ స్తా
దౌర్వః పూర్వో ప్యపూర్వో గ్ని రివ భవదఘప్లుష్టయే ర్కావభాసః. ౩౫.

మ. అలగంధర్వులు గద్యపద్యపదహృద్యాతోద్యవాద్యంబులన్,
దళితాఘాద్యసునారదాద్యృషులు స్వాధ్యాయార్హ్యమంత్రంబులన్,
బొలుతం గొల్చెడు వేది రా, జగము సద్యోయావనం బందు, ద్యో
తులచోద్యద్యుతివిద్యమాన యలఖద్యోతాభ ప్రోచు న్మిమున్. ౩౬.

స్ర. గంధర్వై ర్గద్యపద్యవ్యతికలితవచోహృద్య మాతోద్యవాద్యై
రాద్యై ర్యో నారదాద్యై ర్మునిభి రభినుతో వేదవేద్యై ర్విభిద్య
ఆసా ద్యాపద్యతే యం పున రపి చ జగ ద్యౌవనం సద్య ఉద్య
న్నుద్యోతో ద్యోతితద్యౌ ర్ద్యతు దివసకృతో సా వపద్యాని వో ద్య. ౩౬.

శా. కొంచెం బాతినచందు జాలను, బోమంగుక్ రేవెలుంగుం, బటా
పంచం బాతమమ్ముం, దనూదుచయముక్, భా దీఱుమా నేరులక్
గాంచం, బోంచుత్తుణోదయాచలతటాంతర్ధిప్రభా తాంశుమ
త్ప్రాంచద్యోత మపూర్ణజాతము, క్షమహాప్రాతంబులక్ మీ కిదుక్.

శ్లో. ఆవానై శ్చంద్రకాంతై శ్చ్యుతతిమిరతయా తానవా త్తారకాణా
మేణాంకాలోకలోపా దుపహతతమసా మోషధీనాం లయేన
ఆరా దుత్ప్రేక్ష్యమాణా క్షణ ముదయతటాంతర్హిత స్యాహిమాంశో
రాభా ప్రాభాతికీ వో వహ న తు నితరాం తావ దావిర్భవంతీ. ౩౨.

మ. సమకాలోదితపద్మరేణువు వయస్యం బోలఁ, గెంపారుప
త్రములం జవ్వన మబ్బి వెండి, వనముల్ రాగిల్లఁ బ్రాగద్రిభా
గమునన్, లాఁగలలోఁగడం జొరక సూక్ష్మత్వంబునం గ్రాలున
ర్యముకల్యప్రభ, భావశాంతి యిడి మి మ్మశ్రాంతముం బ్రోచుతక్.

శ్లో. సానా సా నాదయే నారుణితదళపునర్వ్యావనానాం వనానా
మాలీ మాలీథపూర్వా పరిహృతకుహరోపాంతనిమ్నా తనిమ్నా
భా వో భావోపశాంతిం దిశతు దినపతే ర్భాసమానా సమానా
రాజీ రాజీవరేణో స్సమసమయ ముదేతీవ యస్యా వయస్యా. ౩౮.

మ. జలజవ్రాతము విచ్చి సల్పు నలు వెచ్చక్, నీరు వెచ్చింప ద
త్కులకాలోకనవృష్టి సేయుఁ, దనుఁ గన్గో మిర్మిటుల్ గొల్ప ద
త్తాలుగట్టుం దొలుతం, దివంబుఁ బిదపం, దోడ్తో దెసల్ పావనం
బులఁ గావించెడు నేది, చోవు నలప్రాభ్యూపషాభ మీదోషముల్. ౩౯.

శ్లో. ఉజ్జృంభాంభోరుహాణాం ప్రభవతి పయసాం యా శ్రియై నోష్ణతాయై
పుష్ణా త్యాలోకమాత్రం న తు దిశతి దృశాం దృశ్యమానా విఘాతం
పూర్వాద్రే రేవ పూర్వం దివ మను చ పునః పావనీ దిజ్ముఖానా
మేనాం స్యైనీ విభా సా నుదతు నుతిపదైకాస్పదం ప్రాక్తని వః. ౩౯.

మ. సకలపుణ్ వర్గికి నేఁడి యొజ్జతము వాచస్పత్య మావాక్పయిం
బలఘూచ్చారితబుగ్విరించిచతురాస్యవ్యాహృతుల్ గూడ, న
ర్చల నిచ్చల్ వివరింపఁ జాలనిరవిప్రాభాతికార్చిస్సు, ని
ర్మలచారిత్రముతోడ మీ కధికవర్చస్సుం బ్రసాదించుతన్. ౪౦.

స్రగ్. వాచాం వాచస్పతే ర ప్యచలభిదుచితాచార్యకాణాం ప్రపంచై
ర్వైరించానాం త థోచ్చారితరుచిమదృచాం చాననానాం చతుర్ణామ్
ఉచ్చై తార్చాసు వాచ్యచ్యుతి శుచిచరితం యస్య నోచ్చై ర్వివిచ్య
ప్రాహ్యాః వర్చ శ్చకాస చ్చిర ముపచినుతా త్తస్య చండార్చిషో వః. ౪౦.

మ. చిగు రై చెట్లను, జేవు రై గిరులపై, సిందూరశృంగార మై
దిగిభేటుకుంభములన్, మహారజతధాత్రీభృద్విభావ్యాప్తి యై
గగనంబం దురువిద్రుమప్రతతి యై కంధిం, బ్రభాతంబునన్
దాఁగ రై పర్వెడుప్రొద్దు నెండపొడ, సంతోషంబు మీ కిచ్చుతన్. ౪౧.

స్రగ్. మూర్ధ్న్యద్రే ర్ధాతురాగ స్తరుషు కిసలయో విద్రుమౌఘ స్సముద్రే
దిఙ్మాతంగోత్తమాంగే ష్వభినవనిహిత స్సాంద్రసిందూరరేణుః
సీమ్ని వ్యోమ్న శ్చ హేమ్న స్సురశిఖరిభువో జాయతే యః ప్రకాశః
శోణిమ్నా సా ఖరాంశో రుషసి దిశతు వ శ్శర్మ శోభైకదేశః. ౪౧.

మ. అపరాద్రీశుతలన్ నిలన్ నెల, తమోహాలాహలం బాఱఁ, దూ
రుపునం బ్రాగరుణప్రవాళ మయి తారోడఁ బ్రత్యూషకల్పకం
బపురూపంబుగఁ దోఁచి తాఁ గమలమం దారక్తపీతాంబరో
రుపరిశ్లేషము గాంచునరుకసిరి కోరుకల్ మీకుఁ జేకూర్చుతన్ ౪౨.

స్రగ్. అస్తాద్రీశోత్తమాంగే శ్రితశశిని తమఃకాలకూటే నిపీతే
యాతే వ్యక్తిం పురస్తా దరుణకిసలయే ప్రత్యూషపారిజాతే
ఉద్యత్యారక్తపీతాంబరవిశదతరోద్వీక్షితా తీక్ష్ణభానో
ర్లక్ష్మీ ర్లక్ష్మీ రివాస్తు స్ఫుటకమలపుటోపాశ్రయా శ్రేయసే వః. ౪౨.

ప్రభావర్ణనము.

మ. కా దంభోనిధిఁ బుట్టు, కౌస్తుభముఖుల్ గా రబ్ధిజుల్ బాంధవుల్,
లేదుం బద్మము గేలఁ, గాదు వనమాలివక్షంబు గే
హాదిత్యోజ్జ్వలమండలాగ్రభవ యై యాకార మోజంబుగా
నే దాఁ గర్త్రి జగద్వ్యవస్థకును, దాదృక్శ్రీ సిరుల్ మీ కిడున్. ౮౩.

స్ర. నోదన్వా న్జన్మభూమి ర్న తదుదరభువో బాంధవాః కౌస్తుభాద్యాః
పాణౌ పద్మం న యస్యా న చ నరకరిపూరస్స్థలీ వాసవేశ్మ
తేజోరూపా పరైవ త్రిషు భువనతలే స్థాపదధానా వ్యవస్థాం
సా శ్రీః శ్రేయాంసి దిశ్యా దశిశిరమహసో మండలాగ్రోద్గతా వః. ౮౩.

అశ్వవర్ణనము.

శా. నింగిన్ ధే యని పిచ్చుకుం టదలుపన్, హేమాశ్వముల్ సోఁకకుం
డం గాడ్పు న్నిరసించు నెవ్వడిలివన్ నష్టాన్యచిహ్నంబు లౌ
చుం గల్యాంధరంబుపైఁ బఱవఁ, దత్పూర్వోపలప్రోజ్జ్వలం
బంగారం బడియాల మౌపతగవాహంబుల్ జగా లోముతన్. ౮౪.

స్ర. రక్షం త్వక్షుణ్ణహేమోపలపటల మలం లాఘవా దుత్పతంతః
పాతంగాః పంగ్వవజ్ఞాచితపవనజవా వాజిన స్తే జగంతి
